క్లుప్తంగా

ప్రతి కార్యకర్తకు గుర్తింపు



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు, గౌరవం ఉంటుందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండల కేంద్రంలో సంతబొమ్మాళి, వడ్డితాండ్ర పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మనకు రక్ష అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, నాయకులు ఎం.అప్పారావు, కె.సతీష్, పి.రామకృష్ణ, ఎం.భాస్కరరెడ్డి, ఎం.నాగభూషణరావు ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమం ద్వారా సొంతిళ్లు కలిగిన లబ్ధిదారుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. రాజపురం పంచాయతీ వింధ్యగిరిలో జరిగిన సోమవారం పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం ఉద్దేశాన్ని డివిజినల్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ వివరించారు. సర్వే చేసిన జాబితా ప్రాప్తికి 124 ప్రాంతాల్ని గుర్తించామన్నారు. వీటిలో 70 ఇళ్లు కలిగిన వారికి పట్టాలిచ్చామన్నారు. కార్యక్రమంలో కడియాల ప్రకాష్, సనపల జానకీరావు, సనపల కృష్ణారావు, సత్యన్నారాయణపాఢి, ఎలమంచి నీలయ్య, ఎన్ని అశోక్, ఎంపీడీఓ సూర్యనారాయణ, డీటీ రామచంద్రరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్సీ పరామర్శ

కంచిలి: నువాగడ పంచాయతీ పరిధి దొలాయి సాయి గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం పరామర్శించారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు రెండు వేల రూపాయల చొప్పున నగదు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సీడాప్, రెడ్డిక కార్పొరేషన్ల చైర్మన్లు సాడి శ్యాం ప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, స్థానిక సర్పంచ్ సబితా గొమాంగో, మున్సిపల్ కౌన్సిలర్ జగన్ ఉన్నారు.

స్పందనకు 15 వినతులు

టెక్కలి: టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారి బి.రాజమోహన్ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 15 వినతులు అందాయి. హుద్‌హుద్ ఇల్లు మంజూరు చేయాలని టెక్కలికి చెందిన కొత్తపల్లి చిన్నమ్మడు విన్నవించారు. తనకు చెందిన సుమారు నాలుగు ఎకరాల 75 సెంట్లు భూమిని కొంత మంది వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేయాలని ప్రయత్నిస్తున్నారంటూ తలగాం గ్రామానికి చెందిన హెచ్.జయలక్ష్మి ఫిర్యాదు చేశారు. తనకు చెందిన సుమారు ఎకరా తొమ్మిది సెంట్లు స్థలానికి సంబంధించి ల్యాండ్ కన్వర్షన్‌లో సాంకేతి కారణాలను తొలగించాలని టెక్కలికి చెందిన గుడ్ల ఆనందరావు విన్నవించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని పరిపాలనాధికారి రాజమోహన్ వెల్లడించారు.

వీరులారా మీకు వందనం

దేశం కోసం విశేష సేవలందించి జీవితాలను త్యాగం చేసిన వీరుల సేవలు వెలకట్టలేనివని వక్తలు అన్నారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో నాభూమి–నాదేశం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరంలో అమరులైన వారిని స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, సైనిక ఉద్యోగులను సత్కరించి గౌరవించారు. ప్రత్యేక శిలాఫలకాలను ఆవిష్కరించారు. మట్టిని పట్టుకుని ప్రతిజ్ఞ చేశారు. మొక్కలను విరివిగా నాటారు.



కవిటి: బల్లిపుట్టుగలో మట్టిని పట్టుకుని ప్రతిజ్ఞ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, అధికారులు



మందస: పితాతొళిలో సమరయోధురాలు కొంచాటి అనసూయమ్మను సన్మానిస్తున్న ఎంపీపీ దానయ్య, ఎంపీడీవో వాయిలపల్లి తిరుమలరావు



కాశీబుగ్గ: పలాసలో జాతీయజెండాతో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



సంతబొమ్మాళి: నౌపడలో కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీడీవో ప్రేమలీల, ఏపీవో వాసునాయుడు



వజ్రపుకొత్తూరు: రెయ్యిపాడులో మాజీ సైనికులను సన్మానించిన సర్పంచ్ బత్సల ధర్మారావు తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు



ఇచ్ఛాపురం రూరల్: శాసనాంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ బోర పుష్ప



కాశీబుగ్గ: పలాస మున్సిపాలిటీలోని నెహ్రూ పార్క్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, తదితరులు



కోటబొమ్మాళి: శ్రీజగన్నాథపురంలో దేశ సేవకులను సత్కరిస్తున్న సర్పంచ్ సత్యరాజ్ తదితరులు



పలాస: అల్లుకోల మట్టిని పట్టుకుని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



కంచిలి: ఎస్ఆర్సీపురంలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి

నవరత్నాలతో సంతోషం

- వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి



ఎన్టీఆర్ కాలనీలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు

టెక్కలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలతో గడప గడపలో సంతోషం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి గ్రామ సచివాలయం–1 పరిధి ఎన్టీఆర్ కాలనీని పలు వీధుల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు లబ్ధిదారుల జీవితాల్లో ఎటువంటి మార్పులు తీసుకువచ్చాయో తెలుసుకున్నారు. దువ్వాడ వాణి తనయురాలు డాక్టర్ హైందవి సైతం తల్లికి తోడుగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. ఎంపీపీ ఆట సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, మండలంలోని పలు పంచాయతీల సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, నాయకులు దుప్పల శ్రీను, జి.అప్పలరెడ్డి, డి.పోలయ్య, ఎ.రాహుల్, వై.అనంతయ్య, టి.లోకేశ్వరరావు, కె.చంద్రయ్య, ఎ.రవికుమార్, బి.రామకృష్ణ, ఆర్.మురళీరెడ్డి, సిహెచ్.బాలకృష్ణ, వి.ఆదినారాయణ పాల్గొన్నారు.

ఆపత్కాలంలో ఆదుకున్న 108



108 అంబులెన్స్‌లో మగబిడ్డకు జన్మనిచ్చిన సవర కుమారి

మందస: ఆపదలో ఉన్న ఓ గిరిజన మహిళను 108 అంబులెన్స్ సిబ్బంది ఆదుకున్నారు. మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీ కుల్లాడి గ్రామానికి చెందిన సవర కుమారి పురిటి నొప్పులతో సోమవారం బాధపడుతుండగా, మందస 108 వాహనానికి సమాచారం అందించారు. ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ ఎం.రామచంద్రారెడ్డిలు హుటాహుటిన కుల్లాడి చేరుకున్నారు. అప్పటికే కుమారి బాగా ఇబ్బంది పడుతుండడంతో అంబులెన్స్‌లోకి ఎక్కించి చీపి వద్దకు తీసుకురాగా, పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో ఎంతో ధైర్యంగా కుమారికి అక్కడే కాన్పు చేశారు. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన కుమారితో పాటు బిడ్డ కూడా క్షేమంగా ఉండడంతో గిరిజనులు 108 సిబ్బందిని అభినందించారు.

సంక్షిప్తంగా..

మున్సిపల్ చైర్మన్ పరామర్శ

కాశీబుగ్గ: కాశీబుగ్గ హరిజన వీధికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు చింతల రుక్మిణి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు మురగస్ తదితరులను మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చైర్మన్ వెంట పదో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శర్వాణ రవికుమార్, హరిజన సంక్షేమ సంఘ నాయకులు చెరుకుపల్లి నేతాజీ, డబ్బీరు నాగు ఉన్నారు.

కొత్తమ్మతల్లి ఉత్సవాలకు రూ. 50 వేల వితరణ

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఉత్సవాలు అక్టోబర్ 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా రెండో రోజు సాంస్కృతిక కార్యక్రమాల కోసం నరసన్నపేటకు చెందిన డాక్టర్ బలగ మురళీ రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు.

తెప్పలకు శతావధాన పురస్కారం ప్రదానం

కాశీబుగ్గ: సుమిత్ర కళాసమితి ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని బాపూజీ కళామందిర్‌లో మూడు రోజులపాటు నిర్వహించిన సంస్కృతాంధ్ర భాషల్లో జరిగిన సంపూర్ణ శతావధాన కార్యక్రమంలో పలాసకు చెందిన జనజాగృతి సాహితీసంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి విశేష ప్రతిభ కనబర్చారు. దీంతో ఆయనకు నిర్వాహకులు శతావధాన ప్రాశ్నిక పురస్కారాన్ని ప్రదానం చేశారు. దుశ్శాలువతో సత్కరించి ప్రశంసాపత్రం, మెమెంటో అందజేశారు. పలాస జనజాగృతి, లయన్స్ క్లబ్, లలిత కళారంజి కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తిని అభినందించారు.

పూర్వవిద్యార్థుల ఔదార్యం

సోంపేట: మామిడిపల్లి గ్రామానికి చెందిన దున్న తులసమ్మ కుటుంబానికి అదే గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన 1995–96 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. 20 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. తులసమ్మ కుమార్తెలు వందన, ఝాన్సీల ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు తమ వంతు సహకరించే క్రమంలో ఈ సాయాన్ని అందించారు. పూర్వ విద్యార్థులు కె.షణ్ముఖరావు, ఎస్.జయరాం, జి.ఆనంద్, డి.పాపారావు ఉన్నారు.

లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

కాశీబుగ్గ: పలాస సూదికొండ కాలనీలో విద్యుత్ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని 19వ వార్డు కౌన్సిలరు బృందావతి, వైస్సార్‌సీపీ అధికారి ప్రతినిధి శిష్టు గోపి కోరారు. ఈ మేరకు పలాస ఏఈ విద్యాసాగర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. సూదికొండకాలనీలోని మరిడమ్మ వీధి, జంగాల వీధిలో లోవోల్టేజీ సమస్య వల్ల మోటార్లు కాలిపోతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ నాయకుడు బగాది సింహాచలం, స్థానిక మహిళలు సుందరమ్మ, భాగ్యం, లత, రమణి, దుర్గమ్మ, దివ్య, అమీనా, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం స్వయంశక్తిసంఘాల మహిళలకు ఇస్తున్న పథకాల్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతమవ్వాలని స్త్రీనిధి జిల్లా మేనేజర్ రాము అన్నారు. కవిటి మండల మహిళాసమాఖ్య ఆవరణలో ఏపీఎం కె.గోవింద ఆధ్వర్యంలో వీఓఏలతో సోమవారం సమావేశం నిర్వహించారు. మండలానికి మంజూరైన సున్నవడ్డీ పథకం నిధులు, లబ్ధిదారులకు ఏమేరకు లబ్ధి చేకూరింది తదితర అంశాలపై చర్చించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొంతమంది ఇటీవల చనిపోయారు. దీంతో వారి కుటుంబాలను ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం పరామర్శించారు. గోకర్ణపురం గ్రామానికి చెందిన శీర రామకృష్ణ, బెల్లుపడ మాజీ సర్పంచ్ అయిధం హరిక్రిష్ణ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. సీడాప్, రెడ్డిక కార్పొరేషన్ల చైర్మన్లు సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి తదితరులున్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అడ్డుకోవాలి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి రత్తకన్న గ్రామాన్ని ఆనుకొని ఉన్న పీర్లకొండలోని 197/1,197/2 సర్వేనంబర్లలోని ప్రభుత్వ స్థలాలో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకోవాలని రత్తకన్న గ్రామానికి చెందిన కౌన్సిలర్లు, గ్రామస్తులు కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరికి సోమవారం వినతి పత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటిలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక అలియన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. నీటిని సక్రమంగా సరఫరా చేయాలని, కోతులు, కుక్కల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. అలియన్స్ క్లబ్ ప్రతినిధులు కాళ్ల నరసింహమూర్తి, భీష్మ, గోపి, పి.ఢిల్లి పాల్గొన్నారు.

నీటి పథకం ప్రారంభం

కంచిలి: ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. బొగాబెణిలో సర్పంచ్ గణప సింహాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2.4 లక్షలతో బోరు, రెండు వేల లీటర్ల కెపాసిటీ గల ట్యాంక్‌తో మినీ రక్షిత నీటి పథకాన్ని ప్రారంభించారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దు కేశవపాత్రో, జేసీఎస్ మండల కన్వీనర్ కొణపల సురేష్ పాల్గొన్నారు.

ఎండీయూ ఆపరేటర్‌పై ఫిర్యాదు

కవిటి: బొర్రపుట్టుగ గ్రామానికి చెందిన ఎండీయూ ఆపరేటర్‌పై లబ్ధిదారులు, కవిటి–2 ప్రాదేశిక వైఎస్సార్‌సీపీ నాయకులు దుద్ది ధర్మారావు, కోళ్ల తులసీలతో కలిసి స్థానిక ఉపతహసీల్దార్ పడాల రామచంద్రరావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. రేషన్ సరుకుల పంపిణీ, సరుకుల తూకంలో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రెండు వార్డులు ఏకగ్రీవం

కంచిలి: మండలంలో నాలుగు పంచాయతీల పరిధిలో నాలుగు వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి నోటిఫికేషన్‌ను అధికారులు జారీ చేశారు. ఇందులో రెండు వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల విత్‌డ్రా గడువు ముగిసింది. దీంతో మండపల్లి నుంచి ఒకటో వార్డుకు మాదిన ధనుంజయరావు, ముండ్ల నుంచి 10వ వార్డుకు షర్మిష్ఠ ప్రధాన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి మండల ఎన్నికల అధికారి ఎస్.శివరాంప్రసాద్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఇదిలా ఉండగా మరో రెండు పంచాయతీలైన శాసనాం, జాడుపూడి పంచాయతీల్లో ఒక్కో వార్డుకు ఎన్నిక జరగాల్సి ఉండగా, అక్కడి నుంచి ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

నందిగాం మండలంలో మూడు..

నందిగాం: సుభద్రాపురం, దిమ్మడిజోల, వల్లభరాయునిపాడుల్లో మూడు వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. సోమవారం విత్‌డ్రాకు గడువు కావడంతో సుభద్రాపురం నుంచి బొడ్డాపు దుర్యోధన విత్ డ్రా కావడంతో పల్ల క్రిష్ణారావు, వల్లభరాయునిపాడులో మణిగాం గౌరమ్మ విత్‌డ్రా కావడంతో పిరియా సూరమ్మ, దిమ్మిడిజోలలో పల్లి కుమారి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయింది. అయితే పంచాయతీ సర్పంచ్ ఎన్నిక జరగనున్న అన్నాపురంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు బార్నాన ఇంద్రవేణి, టీడీపీ మద్దతుదారు బార్నాన తిరుపతిరావు పోటీలో ఉండగా.. ముగ్గురు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు.

చిత్తశుద్ధితో హామీలు అమలు

మందస: రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో హామీలను నెరవేర్చుతోందని ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు అన్నారు. సొండిపూడి పంచాయతీ బాలాజీపురం, హంసరాళి పంచాయతీలోని మందవూరులో సోమవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకం కింద భూహక్కు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలు పడుతున్న భూసమస్యలను గుర్తించి, అప్పటిలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. మండలంలో 8 పంచాయతీలను మొదటి విడతగా గుర్తించామని, దీనిలో భాగంగా బాలాజీపురంలో 210 మందికి, మందవూరులో 119 మందికి భూహక్కు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. సర్పంచ్‌లు చిచ్చుల నళిని, శ్రీనివాసరావు, బురద జగదీష్ పాల్గొన్నారు.